నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

ఓటు హక్కు వినియోగించుకోలేని వయోవృద్ధులు, వికలాంగులను గుర్తించాలి

నవతెలంగాణ-పిట్లం

పోలింగ్ వద్దకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోలేని వయోవృద్ధులను, వికలాంగులను గుర్తించాలని తహసీల్దార్ వేణు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్ఓల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు గాను ఆయా గ్రామాల పోలింగ్ బూత్‌లకు నడిచి వెళ్లలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులను, వికలాంగులను, హెూం ఓటింగ్ ఓటర్లను 12డి ఫామ్ ద్వారా గుర్తించి వారి పూర్తి చిరునామాతో గుర్తించి సకాలంలో తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని బిఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ ప్రశాంతంగా జరుపుకోవాలి : సీఐ



నవతెలంగాణ-కామారెడ్డి

రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ తెలిపారు. గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్లో కామారెడ్డి పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ పెద్దలతో రంజాన్ పండుగను పురస్కరించుకొని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కామారెడ్డి పట్టణంలో ఉన్న ప్రతి మజీద్ కమిటీల పెద్దలు, ఇతరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీస్ తరపున చేయాల్సిన పనులు, పండగ జరుపుకుంటున్న ముస్లింలు పాటించాల్సిన నియమాల గురించి చర్చించారు. రంజాన్ పండుగ సమయంలోనే వస్తున్న హెూలీ పండుగను పురస్కరించుకొని తగిన జాగ్రత్తలను ముస్లిం పెద్దలకు హాజరైన వారికి సూచించారు.

ఊ అంటారా.. అయ్యా..! ఉఉ అంటారా..?

- నవీపేట్ సంతల వేలంలో సిండికేటుగాళ్లే సక్సెస్ అయ్యేనా?
- అధికారులు పట్టుబట్టి నెగ్గుతారా.. పట్టుమని మగ్గుతారా?
- కోటికి పైగా ఆదాయం.. నిబంధనలు హుష్ కాకి
- ఎన్నికలను తలపించిన హై డ్రామా
- వేలం పాటాదారుల వంకర బుద్ధి
- జీపీ ఆదాయంపై ప్రభావం..



వారాంతపు సంత వేలానికి అరగంట పాటు హాజరు కాని పాటదారులు..

నవతెలంగాణ-నవీపేట్

జిల్లాలో అత్యంత ఆదాయం ఉన్న నవీపేట్ మేకల, వారాంతపు సంతల వేలం ముచ్చటగా మూడుసార్లు నిర్ణయ ధర రాకుండా హై డ్రామాగా సాగి వాయిదా పడడంతో ఇప్పుడు ప్రత్యేక అధికారులు "ఊ అంటారా..! ఉఉ అంటారా?" అని స్థానికంగా సర్వత్ర ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ప్రత్యేక అధికారులు పంచాయతీ ఆదాయాన్ని పెంచేందుకు పట్టుబట్టి నెగ్గుతారా లేక "మామూలు"గా తీసుకొని మగ్గుతారా? అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు.

కోటికి పైగా ఆదాయం.. నిబంధనలు హుష్ కాకి

తెలంగాణలోనే అతిపెద్ద మేకల సంత కావడంతో వేల సంఖ్యలో మేకలు, గొర్రెలు వస్తుండడంతో పాటు దూర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో లారీలు, డీసీఎం వాహనాలు సంత ప్రాంగణంతో పాటు నాలుగు దిక్కుల రోడ్లు, బస్టాండ్ ప్రాంగణం సైతం మేకల క్రయవిక్రయాలతో కిక్కిరిసి వందల సంఖ్యలో వాహనాలు వేల సంఖ్యలో గొర్రెలు, మేకలు రావడంతో వేలం నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడటంతో వారానికి లక్షల్లో ఆదాయం సమకూరుతోంది. గత ఏడాది జరిగిన వేలంలో పోటీ పెరగడంతో 55 లక్షల 16 వేలు పలికింది. 60 లక్షలకు పైగా పలికిన దక్కించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరగడంతో రెండో పాటదారులు వెనక్కి తగ్గారు. అటువంటిది మేకల సంత వేలం ప్రస్తుతం 40 లక్షల 51 వేలకు, వారాంతపు సంత 15 లక్షలకు గాను ఐదు లక్షల పంతొమ్మిది వేలకే ఆగడం, ఆశావాహులకు పదివేల చొప్పున సుమారు 190 మందితో పాటు గ్రామపెద్దలు, అధికార యంత్రాంగానికి 10లక్షలకు పైగా పంచేందుకు సిద్ధమయ్యాడని బహిరంగంగానే సర్వత్ర చర్చలు జరగడం విశేషం. కాబట్టి సంతల వేలంపాట నిబంధనలు నిక్కచ్చిగా పాటించకపోవడంతో వేలంపాటదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి సిండికేట్ వైపు మొగ్గుచూపడంతో పంచాయతీ ఆదాయానికి ఘననీయంగా గండిపడే అవకాశం వచ్చింది. అంతేకాక వేలం నిబంధనల ప్రకారం మేక, గొర్రె, వాహనాలు, దుకాణాలకు వసూలు చేసే రుసుము పట్టికలను సంతలో అమర్చాల్సి ఉండగా దశాబ్దాలుగా నిబంధన "బంధనం"గానే ఉంది. ఈ విషయంపై యువకులు పలుమార్లు వేలం సమయంలో ప్రశ్నించినా.. పంచాయతీ పాలకవర్గాలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా నిక్కచ్చిగా రుసుము ధరల పట్టికను సంతలో నాలుగు వైపులా అమర్చి ప్రత్యేకతను ప్రత్యేక అధికారులు చాటుకోవాలని క్రయవిక్రయదారులతో పాటు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వేలంపాటలో వంకర బుద్ధి..

పెద్దపెద్ద మనుషులు లాగా ఫోజులు కొట్టి.. ఎత్తుఎత్తు గున్నోళ్లు ఎగిరి ఎగిరిపడి.. కురువ కురువ గున్నోళ్లు మురిసి మురిసిపడి.. పంచాయతీ ఆదాయాన్ని పెంచాల్సింది పోయి వంకర బుద్ధి చూయించి చివరకు ఆదాయానికి గండికొట్టారు. భవిష్యత్తులోనూ ఈ ప్రభావం పడి పంచాయతీ ఆదాయం తగ్గి గ్రామ ప్రజల మౌలిక సదుపాయాలు, సఫాయి కార్మికుల అవసరాలపై అత్యంత ప్రభావం పడే అవకాశం ఉంది. కాబట్టి జిల్లా పాలనధికారితో పాటు ప్రత్యేక అధికారులు ప్రత్యేక చొరవచూపి రీవేలంపాటకు అన్ని సిద్ధం చేయాలని లేదా గ్రామపంచాయతీ సిబ్బందితో వసూలు చేసుకుని ఆదాయం పెంచుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికలను తలపించిన హైడ్రామా!

గ్రామపంచాయతీలో మంగళవారం మేకల వారాంతపు సంతలతోపాటు సులబ్ కాంప్లెక్స్‌ల వేలం నిర్వహించగా 200 మందికి పైగా లక్ష రూపాయలు పంచాయతీకి చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. కానీ 10 శాతం మంది కూడా పాట పాడలే.. అధికార యంత్రాంగంతో పాటు పోలీసులు ఉన్న బహిరంగంగా కమిట్మెంట్ చేసుకోవడం కానీ వ్యక్తులను వేలంపాట హాలులో నుంచి నయానో భయానో బయటికి తీసుకొచ్చి సెట్ చేసుకొని అప్సెట్ ధర రాకుండా సక్సెస్ అయ్యారు.

పంచాయతీ ఆదాయం పెంచడం కోసం కృషి చేయాలి



జిల్లా అధికారులు గ్రామపంచాయతీ ఆదాయం పెంచేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి. అవసరమైతే పంచాయతీ కార్మికులతో వసూళ్లకు పాల్పడితే మరింత ఆదాయం పెరుగుతుంది. వారానికి కాంట్రాక్టర్లకు రెండు నుండి మూడు లక్షల వరకు వసూలు చేస్తే అందులో కనీసం 70 శాతం చేసిన పంచాయతీకి లక్షల్లో ఆదాయం పెరుగుతుంది. దానికి అనుగుణంగా సిబ్బందిని పెంచుకోవడంతో పాటు సఫాయి కార్మికులకు సౌకర్యాలను సైతం పెంచుకోవచ్చు.

– నాయక్‌వాడీ శ్రీనివాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.వి.రమ



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.వి.రమ

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలో కార్మిక వర్గానికి నష్టం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.వి.రమ పిలుపునిచ్చారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సిఐటియు ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ హాజరై మాట్లాడుతూ.. గడచిన పది సంవత్సరాల కాలంలో దేశంలో బిజెపి కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలు అనుసరించిందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను యాజమాన్యాలకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా మార్చేందుకు యత్నిస్తున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ పట్ల వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు పెంచి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని అన్నారు. బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ఎన్నికల్లో ఓడించాలని, లేకుంటే బీజేపీ తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలు రాబోయే కాలంలో కార్మికులకు ఉరితాడులుగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26,000 అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రంగాల కార్మిక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రమేష్‌బాబు, ఈవీఎల్ నారాయణ, సహాయ కార్యదర్శులు నన్నేసాబ్, మోహన్, రేణుక, బాలమణి, సుకన్య, స్వప్న, సాహెరా బేగం, లక్ష్మి, మౌనిక, మమత, ఫసియోద్దీన్, మోహన్, గణేష్, అబ్దుల్, నీలావతి, లక్ష్మి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు రైతుల ఆధార్‌కార్డు ద్వారానే విక్రయించాలి

- జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి



నవతెలంగాణ-రామారెడ్డి

రసాయన ఎరువులను దుకాణదారులు రైతు ఆధార్‌కార్డు ద్వారానే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి సూచించారు. గురువారం మండలంలోని ఉప్పల్వాయి, రామారెడ్డి, రెడ్డిపేట్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టంలో భాగంగా తనిఖీలు చేపట్టామని, డిడిఎస్‌లు పెండింగ్‌లో ఉంటే వెంటనే ఈపిఓఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్, డీలర్లు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, దిలీప్, నవీన్, గంగరాజు తదితరులున్నారు.

డైరెక్టర్లతో రెంజల్ సింగిల్‌విండో చైర్మన్ చర్చలు

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ సింగిల్ విండో అభివృద్ధి పనుల విషయంలో డైరెక్టర్లతో సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్ గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల వస్తువులపై చర్చ జరిగింది. త్వరలో జరిగే మహాజనసభలో పలు అంశాల గురించి డైరెక్టర్లతో చర్చలు జరిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రశాంత్, సీఈవో రాము, డైరెక్టర్లు అగ్గు నారాయణ, ఖదీర్‌పాషా, సాయిరెడ్డి, చంద్రకళ, అంచ సుధాకర్, గంగమణి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం ఉండొద్దు

- కోటగిరి సబ్ స్టేషన్ పరిశీలించిన సీజీఎం అశోక్



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీజీఎం అశోక్

నవతెలంగాణ-కోటగిరి

అంతరాయం లేకుండా ప్రజలకు విద్యుత్‌ను అందించాలని వరంగల్ సిజిఎం బి.అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 3311 సబ్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ అందజేయాలని, కరెంటుకు ఆటంకం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రజలందరికీ విద్యుత్ అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఏఈ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ రమేష్



నవతెలంగాణ-బోధన్

రైతులు తాము పండించిన సన్‌ఫ్లవర్ పంటను ప్రభుత్వం మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సాలూర మండల తహసీల్దార్ రమేష్ అన్నారు. గురువారం సాలూర సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ పంటలను దళారులకు విక్రయించి నష్టపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. క్వింటాలు సన్‌ఫ్లవర్‌కు ప్రభుత్వం రూ.6760 మద్దతుగా చెల్లిస్తుందని, కావున దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇన్చార్జి ఏడిఏ సంతోష్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం సన్‌ఫ్లవర్ పంట విస్తీర్ణం తగ్గిందని అన్నారు. బోధన్ డివిజన్‌లో 1605 ఎకరాలలో సన్‌ఫ్లవర్ పంట సాగు చేశారని, బోధన్ ఉమ్మడి మండలంలో 1400 ఎకరాలలో, రెంజల్ మండలంలో 157 ఎకరాలలో పంట సాగు చేశారని తెలిపారు. ఎడపల్లి మండలంలో రైతులు సన్‌ఫ్లవర్ పంట సాగు చేయలేదని అన్నారు. బోధన్ మండలంలో కల్దుర్కి, హున్సా, సాలూర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు పండించిన సన్‌ఫ్లవర్ పంట విక్రయించడానికి పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. అలాగే ఏఈఓ వద్ద పంటల నమోదు పోర్టల్లో పంట సాగు నమోదై ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ బసవంతరావు, ఆర్.గంగాధర్, రైతులు అల్లె జనార్దన్, ముట్టెన్ గంగారం, బచ్చు సాయిలు, కండెల సంజీవ్, వీరేష్ పటేల్, హెంట్లప్ప తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- త్వరలోనే రైతుల ఖాతాలో పంట నష్టపరిహారం
- జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీతో కలిసి పంటలు పరిశీలన



భిక్నూర్ : పంటలను పరిశీలిస్తున్న మంత్రి

నవతెలంగాణ-భిక్నూర్/దోమకొండ/సిరికొండ

అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన పంట నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. త్వరలోనే రైతుల ఖాతాలో పంట నష్టపరిహారం అందజేస్తామని వివరించారు. వర్షాలకు పంటలు నష్టపోవడంతో విషయం తెలుసుకున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు తప్పకుండా నష్టపరిహారం చెల్లిస్తుందని అన్నారు. ప్రస్తుతం ఎకరానికి రూ.10000 చెల్లించి త్వరలోనే 20 లేదా 25 వేల రూపాయలు చెల్లిస్తామన్నారు. అధికారులు పంట నష్టం వివరాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందజేయాలని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబీర్ అలీ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో పంట నష్టపోయిన రైతుల వద్దకు వచ్చి పరిశీలించిన పాపాన పోలేదని, కనీసం పెట్టుబడి సాయం కూడా అందించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులకు కష్టంవస్తే తప్పకుండా ఆదుకుంటుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, రైతులు కోరుకున్న దానికంటే ఎక్కువే కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని భరోసానిచ్చారు. ఈ పరిశీలనలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, జిల్లా ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, రామేశ్వర్ పల్లి వీడీసీ అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, లింబాద్రి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : రాష్ట్రంలో అకాల వర్షానికి పంటలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణరావు, ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. మండలంలోని లింగుపల్లి గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న వరి, మొక్కజొన్న తదితర పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి కృష్ణరావు, ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అకాల వర్షానికి పంటలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం అందించలేదన్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు అందించి వారిని ఆదుకుంటామని, రైతులతో మాట్లాడి వారిని ఓదార్చారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రయ్య గారి అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రబోయిన స్వామి, ఇంద్రకరణ్‌రెడ్డి, పల్లె రామ స్వామిగౌడ్, మధు, ఆశబోయిన శ్రీనివాస్, ప్రసాద్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి రైతునూ ఆదుకుంటామ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు, గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం కొండూరు, పెద్దవాల్గోట్ గ్రామంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రావిటి కెనాల్ ద్వారా రైతులకు సాగునీటికి కృషి చేయాలని రైతుల పక్షాన టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ మంత్రిని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాకారం రవి, కుందేళ్ళ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బాల్ నర్సయ్య, బాకారం సంతోష్, మల్లేష్ యాదవ్, నర్సింగ్, లియకత్ అలీ, నర్సారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సదువు చెప్పేనా..?

- కళాశాల మంజూరైనా.. ప్రారంభం కాని బోధన



మద్నూర్‌లో డిగ్రీ కళాశాల మంజూరైనట్లు ఏర్పాటు చేసిన బోర్డు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ పట్టణానికి 2023వ సంవత్సరంలో డిగ్రీ కళాశాల మంజూరైనా.. తరగతులు మాత్రం ప్రారంభం కాలేదు. మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సంవత్సరమైనా కళాశాల ప్రారంభమయ్యేనా..? అని విద్యార్థులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

ఏళ్ల తరబడి డిగ్రీ కళాశాల కోసం ఇంటర్ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఇంటర్ విద్యార్థుల తల్లిదండ్రుల పోరాటాల ఫలితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం 2023వ సంవత్సరం డిగ్రీ కళాశాలను మంజూరు చేసింది. డిగ్రీ చదువుల కోసం అడ్మిషన్ల సమయం పూర్తి అయ్యే సమయంలో డిగ్రీ కళాశాలను ఇక్కడ ప్రారంభించారు. 2023-24 అకాడమీ డిగ్రీ చదువులు మద్నూరులో కొనసాగకపోవడం విధితమే. 2024-25 సంవత్సరానికి గాను డిగ్రీ చదువుల బోధన మద్నూర్‌లో ప్రారంభం అవుతుందా? లేదా? అనే చర్చలు మండల ప్రజల్లో కొనసాగుతున్నాయి. డిగ్రీ చదువులకు సంబంధించి ప్రత్యేక లెక్చరర్లు, భవనం, తరగతి గదులను ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతం మద్నూర్‌లో గల డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది విద్యా బోధన తరగతులు కొనసాగకుండా డిగ్రీ కళాశాల మంజూరు అయినట్లు బోర్డు ఏర్పాటుకే పరిమితమైంది. 2024-25 సంవత్సరానికి గానూ తరగతులు ప్రారంభించాలంటే ఇప్పటి నుంచే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. వాటిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ చదువుల కోసం అడ్మిషన్లు మద్నూర్‌లో చేసుకునే విధంగా తగిన ఏర్పాట్లు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మారుమూల ప్రాంత విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు దూరప్రాంతాలకు వెళ్లలేక డిగ్రీ చదువులకు దూరమవుతున్నారు. ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ చదువులు అత్యవసరం. డిగ్రీ కళాశాల మంజూరు అయినప్పటికీ విద్యా బోధన చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అడవులను కాపాడటం బాధ్యత

- అటవీ పరిరక్షణపై అధికారుల ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న అటవీ శాఖ అధికారులు

నవతెలంగాణ-రామారెడ్డి

అడవులను కాపాడటం బాధ్యత అని సెక్షన్ ఆఫీసర్ శంకర్ అన్నారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. అవగాహనా సదస్సును చేపట్టారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ శంకర్ మాట్లాడుతూ.. అడవుల ద్వారా ఆక్సిజన్ వస్తుందని, పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. వర్షాలు కురవాలంటే అడవులు పెరగాలని, ఎవరైనా అడవుల్లో చెట్లను నరికినా, అడవి జంతువులను వేటాడి అటవీ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించినా.. చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సూచించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ జయశ్రీ, బీట్ అధికారులు శేఖర్‌రెడ్డి, శ్రీధర్ కుమార్, రామ లీల, సుధీర్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాసం నెగ్గింది

వివరాలు మెయిన్‌లో..

- అందని చైర్మెన్ రాజీనామా పత్రం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్‌డీసీసీబీ అవిశ్వాసం నెగ్గింది. కానీ గత చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి రాజీనామా పత్రం మాత్రం అధికారులకు అందలేదు. రాజీనామా పత్రం నేరుగా అందించినప్పుడే రాజీనామా చెల్లుతుందని (డిసిఓ) జిల్లా సహకార సంఘాల అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
శుక్రవారం | మార్చి 22, 2024 | www.navatelangana.com

జనరల్ ఇన్సూరెన్స్ మేళా


ఇన్సూరెన్స్ మేళా నిర్వహిస్తున్న పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని వన్నెల్ (బి) గ్రామంలో గురువారం తపాలా శాఖ అధ్వర్యంలో వివిధ సంస్థలకు చెందిన జనరల్ ఇన్సూరెన్స్ మేళా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామస్తులకు టాటా జనరల్ ఇన్సూరెన్స్, నీవా బుపా, ఆదిత్య బిర్లా, బజాజ్ అలియాంజ్ కంపెనీలకు సంబంధించిన జనరల్ ఇన్సూరెన్స్ చేశారు. కార్యక్రమంలో తపాల శాఖ బ్రాంచ్ వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్లు వన్నెల్ బి సత్యనారాయణ, బోదేపల్లి వినోద్, చిట్టాపూర్ గంగాధర్, కోమన్ పల్లి నవీన్, జలాల్ పూర్ రాజు, ఫతేపూర్ దివ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన చింతలూరు వీడిసి సభ్యులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వీడిసి సభ్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని చింతలూరు వీడీసీ సభ్యులు శాలువాతో సన్మానించారు. భూపాతి రెడ్డి నివాసంలో మండలంలోని చింతలూర్ కాంగ్రెస్ నాయకులు, వీడీసీ సభ్యులు రామడుగు ప్రాజెక్ట్ కెనాల్ నీళ్లను వదలాలని కోరగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి నీళ్లు వదలించడంతో కాంగ్రెస్ నాయకులు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు పుప్పాల గంగాధర్, అరిగెల అభిలాష్ పుప్పాల హన్మాండ్లు, వీడీసీ సభ్యులు, శ్రీనివాస్ శేఖర్, చిన్నారెడ్డి, గంగాధర్, భాజన్న పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్, పరీక్ష కేంద్రాలు పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాలలో ఉన్న పోలింగ్ స్టేషన్లను, పరీక్ష కేంద్రాన్ని గురువారం నిజామాబాద్ డివిజన్ అర్డిఓ రాజేంద్ర కుమార్, తహసిల్దార్ వెంకట్రావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందల్ వాయి మండలంలోని గన్నారం, సంస్థాన్ సిర్నాపల్లి గ్రామాల్లో అర్డీవో రాజేంద్ర కుమార్ సందర్శించిన అనంతరం మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బాగంగా పోలింగ్ స్టేషన్ లకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట మండల రెవెన్యూ అధికారి మోహన్, జూనియర్ అసిస్టెంట్ చరణ్, తదితరులున్నారు.

వైద్యులు మధుశేఖర్‌కు సన్మానం


మధుశేఖర్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మధు శేఖర్ హాస్పిటల్‌లో పేదల కోసం నిర్వహించిన 45వ సర్జికల్ క్యాంప్ విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా పట్టణానికి చెందిన సామాజిక సేవకులు పట్వారీ తులసి కుమార్ వారి మిత్ర బృందంతో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి క్యాంపులు చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ పేదల కోసం నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని , పట్వారి తులసి సేవలు అభినందనీయమని అన్నారు. పట్వారి తులసి మాట్లాడుతూ.. చేయూత ఆధ్వర్యంలో డాక్టర్ వైద్య సేవలు ఆదర్శమని, చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో సందీప్, వాసు, ఇబ్రహీం, హాస్పిటల్ సిబ్బంది రాము, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లి కొండ గ్రామంలో శిలతీర్థ వెంకటేశ్వర ఆలయం కమిటీ వారు మరియు గ్రామ అభివృద్ధి కమిటీ వారు నూతన ఆలయం నిర్మాణం కొరకై నిధుల గురించి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తొర్లికొండ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ గ్రామావృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

- నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ భవన్‌లో గౌరవ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ భవన్‌లో గురువారం విలేక రుల సమావేశం నిర్వహించారు. రైతులు ఆందోళన చెందవద్దని, ఎప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, చైర్మన్, కోపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ లిమిటెడ్ మానాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్. ఆర్. భూపతి రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు, చైర్మన్, రాష్ట్ర ఉర్దూ అకాడమి తాహెర్ బిన్ హందాన్, బాన్సువాడ ఇంఛార్జి, రవీందర్ పాల్గొన్నారు.

మంత్రి జూపల్లికి సన్మానం



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మంత్రి జూపల్లి కృష్ణారావు మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు పలు మండలాల్లో పర్యటించగా జక్రం పెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

సైన్స్ బిల్డింగ్ పనులపై విచారణ కమిటీ వేయాలి

- పిడిఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో 18 కోట్లతో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ పనులపై విచారణ కమిటీ వేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీలో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ గత నెల రోజుల కిందటే పగుళ్లు ఏర్పడ్డాయని, పనుల్లో నాణ్యత ప్రమాణాలతో జరగడం లేదని అన్నారు. నత్తనడకన పనులు సాగుతున్నాయని , ఇప్పటివరకు జరిగిన పనులపై విద్యార్థులు ప్రొఫెసర్లు, ఇంజనీర్లతో కలిపి కమిటీ వేయాలని, వచ్చే విద్యా సంవత్సరం లోగా బిల్డింగ్ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రవీందర్, దేవిక, అక్షయ్, ఆకాష్, రాకేష్, లహరి తదితరులు పాల్గొన్నారు.

వీడిన ఉత్కంఠ

- మున్సిపల్ చైర్ పర్సన్‌గా వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్


చైర్‌పర్సన్‌కు స్వీట్ తినిపిస్తున్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

గత కొన్ని నెలల నుండి జరుగుతున్న పరిణామాలకు తెరలేపుతూ గురువారం మున్సిపల్ చైర్ పర్సన్‌గా 23 వార్డు కౌన్సిలర్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్డిఓ రాజా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 30 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. 19 కంటే ఎక్కువ ఉండటం వల్ల చైర్ పర్సన్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం ప్రారంభించగా, ఐదవ వార్డు కౌన్సిలర్ బండారి ప్రసాద్ సభ్యురాలి పేరును ప్రతిపాదించారు. 14వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ బలపరిచారు. దీంతో ఏకగ్రీవంగా చైర్‌పర్సన్ పదవికి ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

ఇకముందు అరాచకాలు జరగవు
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

గత పాలకుల హయాంలో జరిగిన అరాచకాలు ఇకముందు జరగవు. అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తాం. ఈ ఎన్నికల్లో చివరి వరకు కాందేష్ సంగీత, లావణ్య ఎవరైనా సరే అని టాస్ ద్వారా లభించింది. సంగీతకు కూడా సముచిత స్థానం కల్పిస్తాం.

పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాం
నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్‌రెడ్డి

నాలుగు సంవత్సరాల నుండి పట్టణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. అభివృద్ధి కుంటుపడింది. మొత్తం 36 మంది కౌన్సిలర్లకు గాను 30 మంది పాల్గొని లావణ్యను ఎన్నుకున్నారు. ప్రతి వార్డును అభివృద్ధి పరచేందుకు నిర్విరామ కృషి చేస్తాం.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
నూతన చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్

ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

పోలీస్ బందోబస్తు

పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి ఆధ్వర్యంలో బలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐటీ హబ్ అభివృద్ధికి కృషిచేస్తా

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్
- ఐటీ హబ్‌ను సందర్శన


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని బైపాస్‌లో ఎనిమిది నెలల క్రితం ప్రారంభించిన ఐటీ హబ్‌ను మొదటిసారిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐటీ హబ్ కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించి, ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ పాలకులు నిర్మించిన కంపెనీలను తీసుకురావడంలో విఫలం అయ్యారని అన్నారు. 671 సీటింగ్ కెపాసిటీ ఉన్న ఈ ఐటీ హబ్‌లో 313 మాత్రమే పూర్తి అయ్యాయని, ఇంకా 368 ఖాళీలు ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో తప్పకుండా ఐటి హబ్ పైన ప్రతేక దృష్టి పెట్టి టాప్ కంపెనీలతో మాట్లాడి ఐటి హబ్‌కు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుత ఐటి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఐటి హబ్ అభివృద్ధికి, అలాగే ఇక్కడ ఉన్న నిరుగ్యోగులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిగ్రీ, బి టెక్ చదువుతున్న, పూర్తి చేసిన నిరుద్యోగులు టాస్క్ ద్వారా ఐటీ, నాన్ ఐటీ రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ తీసుకొని ఉపాధి అవకాశాలు పొందొచ్చని అనానరు. ఐటి హబ్ యాజమాన్యం, ఉద్యోగులు రాత్రి పని చేసే వారికి బస్సు సౌకర్యం కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా డిపో మేనేజర్‌కు మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్స్, ఇల్లెందుల మమత ప్రభాకర్, పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, మాయావర్ సవిత రాజ్, మీసేవ శ్రీనివాస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లతోనే గ్రామ అభివృద్ధి

- టీం లీడర్ బి.కవిత


పన్నును వసూళ్లు చేస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామాల్లో పేరుకుపోయిన ఇంటి పన్నుల వసూళ్ల తోనే గ్రామ అభివృద్ధి ముడిపడి ఉంటుందని, దాని కోసం గ్రామస్తులు సహకరించాలని గ్రామపంచాయతీలో డబ్బులు ఉంటేనే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శుల ప్రత్యేక టీం లీడర్ బి కవిత అన్నారు. ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మండలంలోని రాంపూర్(డి) గ్రామంలో గురువారం ఇంటింటికి తిరుగుతూ లక్షా 14వేల రూపాయల ట్యాక్సులను ఒక్క రోజులోనే వసూలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. జిల్లా, మండల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అనేక గ్రామాల్లో పేరుకుపోయిన బకాయిలను వసూలు చేయడానికి ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాంపూర్ డి పంచాయతీ కార్యదర్శి దివ్య, రంజిత్, లావణ్య, వినయ్, స్టేఫేన్, కరీం, శ్రావణి, కరోబార్ బుచ్చన్న తో పాటు ఉన్నారు.

డౌన్ సిండ్రోమ్‌తో శారీరక, మానసిక రుగ్మతలు

- పిల్లల వైద్య నిపుణులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

పుట్టుకతో శరీరానికి కావలసిన హార్మోన్ సింద్రోమ్ లు తక్కువగా ఉండడంవల్ల డౌన్ సింద్రోమ్ బారిన పడి శారీరక మానసిక రుగ్మతలకు గురవుతారని పిల్లల వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఎప్పుడైతే ఇలాంటి లోపంతో పిల్లలు జన్మిస్తారో అలాంటి పిల్లలకు తల్లిదండ్రులు వారి నడవడికను గుర్తిస్తూ ప్రోత్సాహనందిస్తూ సరైన వైద్యం అందించినట్లయితే వారు వారి పనులు చేసుకోవడంతోపాటు మంచి ఉన్నత స్థాయికి కూడా ఎదిగే ఆస్కారం ఉందని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఇందు అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఇందూర్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందూరు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్, నవజాత శిశు వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నేతి బాలేష్, డాక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డౌన్ సింద్రోమ్ రావడానికి హార్మోన్లు తక్కువ స్థాయిలో ఉండడం తల్లులు గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల పిల్లలకు ఈ సమస్య తలెత్తుతుందని తెలిపారు. ఇలాంటి పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని మంచి శిక్షణ ఇవ్వడం, ఫిజియోథెరపీ చేయించడం ద్వారా సమస్యను అధిగమించవచ్చని వారు చెప్పారు.

అనంతరం నవజాత శిశు వైద్య నిపుణులు డాక్టర్ నీతి బాలేష్ మాట్లాడుతూ.. డౌన్ సింద్రోమ్ ప్రపంచవ్యాప్త సమస్య అని తెలిపారు. దీనిని అధిగమించాలంటే ఏ బి సి డి అనే పద్ధతిలో నియంత్రించవచ్చని చెప్పారు. స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ లాంటివి ఈ డౌన్ సింద్రోమ్, మానసిక దివ్యాంగుల విద్యార్థులకు సరైన ఫిజియోథెరపీ ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూ వారికి నచ్చిన విధంగా ప్రోత్సహించడం వల్ల నేడు ఎంతోమంది మానసిక, అంధ విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్ధయ్య ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మానసిక దివ్యాంగులు, అంధ విద్యార్థులు, డౌన్ సింద్రోమ్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, స్నేహ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గం


గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాధాకృష్ణన్‌ను రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ పాలకమండలి సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, విశ్రాంత ఐఏఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మదన్మోహన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోటిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, ఈవి శ్రీనివాస్, మియాపురం రమేష్, జూనియర్ రెడ్ క్రాస్ సభ్యుడు సంజీవరెడ్డి, కామారెడ్డి పలు జిల్లాల చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుష్ప పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా గవర్నర్ సెక్రెటరీ వెంకటేశం ఐఏఎస్‌ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ.. చేపడుతున్నటువంటి కార్యక్రమాలను గవర్నర్ కి వివరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సభ్యులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ అంతర్జాతీయ స్థాయికి తేవడానికి తానుకూడా ముందుంటానని, ప్రతి జిల్లాకు వచ్చి రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులను పరిచయం చేసుకొని జిల్లాల్లో వారు చేస్తున్న కార్యక్రమాలను ఎంత మంది వాలంటీర్స్ జిల్లాలో పనిచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

పిల్లల పెంపకం-ఒక కళపై నేడు సెమినార్

నవతెలంగాణ-ముప్కాల్

పిల్లల పెంపకం-ఒక కళ అనే అంశంపై పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు శుక్రవారం సెమినార్ నిర్వహిస్తున్నట్లు ముప్కాల్ కృష్ణవేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్ గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా పాఠశాల జోనల్ ఇంచార్జ్ హైదరాబాద్ నుండి శేఖర్ రెడ్డి, ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ జీఏవి కుమార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ చవాన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి ఎంపిక


వర్షిత్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ప్రిన్సిపాల్

నవతెలంగాణ-సిరికొండ

యాదాద్రి భువనగిరి జిల్లాలోని అలైర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23, 24 తేదీల్లో జరిగే 8వ రాష్ట్రస్థాయి అండర్ -14 సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య గురువారం తెలిపారు. పాఠశాలకు చెందిన పి.వర్షిత్ ఈ నెల 11న ఆర్మూర్‌లో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నేడు పాఠశాలలో వర్షిత్‌ను పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

- కీలక పదవులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం
- త్వరలోనే పదవులు పొందిన నాయకులకు ఘన స్వాగతం, ర్యాలీ


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కీలక పదవులు ఇచ్చినందుకు గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమైన నాయకులు ఈరవత్రి అనిల్‌కు రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్‌గా, మానాల మోహన్ రెడ్డికి రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా, అన్వేష్ రెడ్డికి రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అందుకు సహకరించిన క్యాబినెట్ మంత్రులకు, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గానికి కీలక పదవులు ఇవ్వడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందనే నమ్మకం కలిగిందని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల కోసం ఆలోచించే నాయకులకు పదవులు ఇవ్వడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాహెర్ బిన్ హందాన్‌కు ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన పదవులు చేపట్టిన నాయకులకు త్వరలోనే ఘన స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని ముత్యంపేట మాజీ విండో చైర్మన్, రైతుబంధు మండలాధ్యక్షులు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రమణ రెడ్డి, అంచనూరు, అంబరిపేట గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్, ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరెడ్డి, స్వామి, మధు ఉన్నారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ


ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇస్సన్నపల్లిలో ఉపాధిహామీ పనులను ఎంపీడీవో సవితా రెడ్డి, ఏపీవో ధర్మారెడ్డితో పాటు టిఏలతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సవితరెడ్డి, ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే పనికి వెళ్లాలని, సరిపడే తాగునీరు పని ప్రదేశంలో ఉంచుకోవాలని, కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిఎలు జగదీశ్వర్‌రెడ్డి, నరసయ్య, శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు భూమయ్య, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం మరింత పెంచేలా

స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

నవతెలంగాణ-కామారెడ్డి

ఏప్రిల్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన యువతను నూతన ఓటరుగా నమోదుతో పాటు ఓటింగ్ శాతం మరింత పెంచేలా స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలోని ఏర్పాటు చేసిన స్వీప్ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మరో మూడు శాతం మేర 18-19 సంవత్సరాలలోపు యువతను ఓటరుగా నమోదు చేయడానికి అవకాశముందని, ఆ దిశగా యువతను ప్రోత్సహించి ఓటర్లుగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. మే 13న జరిగే లోక్‌సభ పోలింగ్‌కు నేను ఖచ్చితంగా ఓటేస్తాను అనే భావన కలిగించి ఓటింగ్ శాతం పెంచేలా చూడాలన్నారు. 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులో ఏదో ఒకటి తప్పని సరిగా పోలింగ్ బూతుకు తీసుకువచ్చేలా అవగాహన కలిగించాలన్నారు. వేసవి దృష్ట్యా పోలింగ్ మొదలైన మొదటి గంటలోనే భారీగా పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల సహకారంతో పోలింగ్ కేంద్రాలలో షామియానాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఈ మాసంలో క్యాంపస్ అంబాసిడర్ల ద్వారా కళాశాలలో ఫ్యూచర్ ఓటరు దారులను ఓటర్లుగా నమోదు చేయించామని, మాక్ పోలింగ్, మానవహారం నిర్వహించామని తెలిపారు. పిల్లల ద్వారా తల్లిదండ్రులకు ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కలిగించామన్నారు. మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రంగోళి పోటీలు నిర్వహించామని తెలిపారు. ప్రతి ఓటరుకు తమ ఓటు ఏ పోలింగ్ బూత్‌లో ఉన్నదో (ఓటర్ హెల్ప్ లైన్, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్) అవవగాహన కలిగించేందుకు ఈ నెల 22న వాక్ టు పోలింగ్ బూత్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. అదేవిధంగా 26న శాసనసభ సెగ్మెంట్‌లో 5కె రన్, 28న గోడలపై ఓటు ప్రాముఖ్యతపై ఫోటోలు, స్లోగన్ పెయింటింగ్‌లు వేయించనున్నామని కలెక్టర్ తెలిపారు. నవ యువత, థర్డ్ జెండర్‌లను ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, యెన్.ఎస్.ఎస్. ఎన్సీసీ, నెహ్రూ యువ కేంద్రం, కళాశాల లిటరసీ క్లబ్‌లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి వెంకటేష్, సభ్యులు ధర్మానాయక్, శైలి, రామగిరి శర్మ, ఆర్డీఓలు రంగనాథ్, రమేష్ రాథోడ్, మన్నే ప్రభాకర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

ఐకెపి హార్వెస్టర్ లీజుకు

నవతెలంగాణ-రెంజల్

మండల సమాఖ్య ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన హార్వెస్టర్‌ను (కోత మిషన్)ను లీజుకు ఇవ్వనున్నట్లు ఐకెపి ఏపీఎం చిన్నయ్య తెలిపారు. ఈ యాసంగిలో ఆసక్తి గలవారు ఐకెపి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. అతి తక్కువ లీజుతో తాము హార్వెస్టర్‌ను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రేరణ కార్యక్రమంలో క్విజ్ పోటీలు


గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు తెలంగాణ కామర్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో తెలంగాణ విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన "ప్రేరణ" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ బహుమతిని భార్గవి, శ్రీజ, రంగోళీ పోటీల్లో తృతీయ బహుమతిని సందర్శిని, గంగాలక్ష్మి గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ వి.రాధిక తెలిపారు. కళాశాల కామర్స్ విభాగం అధ్యాపకులు పి.స్రవంతి కుమారి, ప్రజ్ఞ విద్యార్థులను ఈ పోటీలలో పాల్గొని గెలుపొందేందుకై కృషి చేశారని తెలిపారు. విద్యార్థులను తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి మెమెంటో, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.రేణుక, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ కె.వనజ, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

క్యాన్సర్ బాధిత చిన్నారికి డిగ్రీ విద్యార్థుల అండ


రక్తదానం చేస్తున్న డిగ్రీ విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చింత భువన్ (5) చిన్నారికి డిగ్రీ విద్యార్థులు అండగా నిలిచారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైయివేటు వైద్యశాలలో అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించారు. హైదరాబాదులోని ఐఐఎంఎస్ ఖైరతాబాద్ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సహాయ ఆచార్యులు రామకృష్ణ గుప్తా సహకారంతో వెంకటేష్, యశ్వంత్ డిగ్రీ విద్యార్థులు వెంటనే స్పందించి వైద్యశాలకు వెళ్లి సకాలంలో రక్తాన్ని అందజేశారు. చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలు వెంకటేష్, యశ్వంత్‌లకు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రామకృష్ణ గుప్తాకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

ప్రశాంతంగా పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష

నవతెలంగాణ-ఎడపల్లి/రామారెడ్డి/బోధన్

పదో తరగతి విద్యార్థులు ఆంగ్ల పరీక్షను గురువారం ప్రశాంతంగా రాశారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఉండగా జానకంపేట్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 112 బాల, బాలికలు, ఎడపల్లి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 106 బాలబాలికలు, తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 160 మంది బాల, బాలికలు పరీక్షలకు హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు రమేష్, లక్ష్మీ కాంతారావు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.

రామారెడ్డి : మండలంలో పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష గురువారం ప్రశాంతంగా ముగిసింది. రెడ్డి పెట్ సెంటర్లో 165 మంది విద్యార్థులకు, 165 మంది విద్యార్థులు, ఉప్పల్వాయిలో 153 మంది విద్యార్థులకు 153 మంది విద్యార్థులు, రామారెడ్డి లో 185 మంది విద్యార్థులకు గాను 183 మంది విద్యార్థులు హాజరై ఇద్దరు గైహాజరైనట్లు ఎంఈఓ యోసేఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

బోధన్ : మండలంలో పెంటాఖుర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేక పర్యవేక్షణ అధికారి రామారావు బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్‌లో భాగంగా బోధన్, సాలుర మండలంలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఎంఈఓ నాగనాథ్ తెలిపారు. 2910 మంది విద్యార్థులకుగాను గురువారం 2903 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 7 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

మైనారిటీ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

- **ప్రిన్సిపాల్ పి.వెంకట్ రాములు**

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల లింగంపల్లి ఖుర్దులో గల 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఆన్‌లైన్ అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. 5వ తరగతిలో 40 సీట్లకుగాను 30 సీట్లు మైనారిటీలకు, 10 సీట్లు రిజర్వేషన్ ప్రకారం నాన్ మైనారిటీలకు కేటాయించనున్నట్లు తెలిపారు. 6,7,8 తరగతుల్లోనూ పరిమిత సంఖ్యలో ఖాళీలున్నాయని వాటికి కేవలం ముస్లిం మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్స్ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఆఫ్‌లైన్‌లో కూడా అడ్మిషన్ తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పాఠ్య, రాత పుస్తకాలు, యూనిఫాం స్పోర్ట్స్ డ్రెస్, ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన బోధన ఉచిత భోజన వసతి ఉంటుందని తెలిపారు. ముస్లిం విద్యార్థులకు ఉర్దూ, అరబ్బీ ప్రత్యేక తరగతులు ఉంటాయని వివరించారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 7995057919, 9440228779 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ

నవతెలంగాణ-రామారెడ్డి/రెంజల్/బోధన్

మండల కేంద్రంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు బాలింతలకు, గర్భిణులకు, కిషోర బాలికలకు, అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చిరుధాన్యాలతోపాటు, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని నీల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహించినట్టు సిడిపిఓ జానకి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, వెల్ బేబీ షో, అన్నప్రాసన, పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహించినట్టు ఆమె పేర్కొన్నారు. పోషణ్ వారోత్సవాల్లో భాగంగా మహిళలకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. పిల్లల ఆరోగ్య ఎదుగుదల గురించి పిల్లల తల్లులకు వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీలరాణి, అంగన్వాడీలు రాజశ్రీ, కలీజ, పరువవ్వ, స్రవంతి, మంజుల, ఆయాలు, బీప్లా ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, ఆరోగ్య కార్యకర్తలు సరోజ, శోభ, ఆశావర్కర్లు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో పెరటి తోట పరిశీలన

బోధన్ : మండలంలోని మావందికలాన్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెరటి తోటను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోపిలక్ష్మీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందించాలనే సంకల్పంతో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పెరటి తోటను ఏర్పాటు చేసినట్టు వివరించారు. బోధన్ డివిజన్‌లో ఏ అంగన్వాడీ కేంద్రంలో లేని విధంగా చిన్నారులకు టీవీ సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి ఇంగ్లీష్ బోధన చేస్తున్న అంగన్వాడీ టీచర్ సవితను సూపర్‌వైజర్ ప్రత్యేకంగా అభినందించారు.


బోధన్ : పెరటి తోటను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోపిలక్ష్మి

కందకుర్తి చెక్‌పోస్ట్‌ను సందర్శించిన బోధన్ ఆర్డీవో



చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున బోధన్ ఆర్డీవో

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌ను బోధన్ ఆర్డీవో జి.అంబదాస్ రాజేశ్వర్ గురువారం సందర్శించారు. పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దులోనున్న ఈ చెక్‌పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎండి కలీం, ఆర్ఐ రవికుమార్, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

చెక్‌పోస్ట్ తనిఖీ

- **రూ.2 లక్షల 50 వేలు పట్టివేత**


తనిఖీల్లో భాగంగా పట్టుకున్న డబ్బు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఎంపీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి మెదక్ జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును గురువారం ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా సరిహద్దు అయిన పోచారం వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎవరైనా తమ వద్ద డబ్బులు తీసుకెళ్లాలనుకుంటే ఆధారాలతో సహా తీసుకెళ్లాలని, లేకుంటే రూ.50 వేలలోపు మాత్రమే డబ్బు తరలించడానికి అనుమతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కాగా చెక్‌పోస్ట్ మీదుగా తరలిస్తున్న రూ.2లక్షల 50వేలను పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. ఆయన వెంట ఎస్సై రాజు, ఏఎస్ఐ ఉమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

- **ఎంపీడీవో గోపాలకృష్ణ**

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే ప్రధాన రాజకీయ పార్టీ నాయకులపై చర్యలు తప్పవని ఎంపీడీవో గోపాలకృష్ణ హెచ్చరించారు. మండలంలో ప్రధాన పార్టీల నాయకులు ఇక నుంచి గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని, గోడలపై రాజకీయ నాయకుల శ్లోకాలు రాయకూడదని ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భయపడకుండా నిర్భయంగా విధులను నిర్వహించాలని ఆయన అన్నారు. ఎడపల్లి మండలం మంగళ్‌పాడ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న ఫ్లెక్సీలను, గోడరాతలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగిస్తున్నారు.


పోస్టర్‌ను తొలగిస్తున్న సిబ్బంది

చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలో గురువారం సొసైటీ సంఘం సభ్యుడు గడ్డం బాలరాం సెప్టెంబర్ నెలలో ఆయనకు యాక్సిడెంట్ కావడంతో ప్రమాదవశాత్తు మరణించడంతో జనతా పర్సనల్ యాక్సిడెంట్ ద్వారా ఒక లక్ష రూపాయల చెక్కును సొసైటీ చైర్మన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సందీప్, సంజీవ్, కృష్ణమూర్తి, రమేష్, సొసైటీ సిబ్బందులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రెడ్డిపేట మాజీ సర్పంచ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే షబ్బీర్ అలీ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగులపల్లి రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి నాయక్, భోజు నాయక్, మోతీరాం నాయక్, ధన్సింగ్ తదితరులున్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

- **డాక్టర్ హిమబిందు**

నవతెలంగాణ-లింగంపేట్

ప్రయివేటు ఆస్పత్రుల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని డాక్టర్ హిమబిందు స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని పలు ప్రయివేట్ ఆస్పత్రులను మండల వైద్యాధికారి హిమబిందు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రథమ చికిత్స ఆస్పతుల వద్ద బోర్డు ఏర్పాటు చేసుకోవాలని, డాక్టర్ అనే హోదా వారికి లేదన్నారు. డాక్టర్ అని బోర్డు ఏర్పాటు చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేవలం ప్రథమ చికిత్స చేయాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో రోజువారీగా ఎంతమంది చికిత్స చేయించుకుంటున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఎందుకు బెడ్లు ఏర్పాటు చేశారని వారిని ప్రశ్నించారు. ఆమె వెంట వైద్య సిబ్బంది తదితరులున్నారు.


ప్రయివేటు ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న డాక్టర్ హిమబిందు

బీజేపీ మండలాధ్యక్షునిగా

మాసుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-లింగంపేట్

బీజేపీ మండలాధ్యక్షులుగా మాసుల శ్రీనివాస్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక పెద్దమ్మ గుడిలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మోతే గ్రామానికి చెందిన మాసుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వడ్ల రామచందర్‌చారి, మంగళి నవీన్ కుమార్, మండల ఉపాధ్యక్షులుగా గొల్ల సాయిలు, నారాయణ, మహేందర్, అనిల్‌కుమార్, సున్నం రాజు, సత్తెనపల్లి రాజు, కార్యదర్శులుగా రాజారాం, సాయిలు, ముకుందరెడ్డి, సురేష్‌గౌడ్, దేవేందర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, మహారాజుల మురళి, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, అశోక్, దత్తు రాములు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.


ఎన్నికైన నూతన కమిటీ

493 జీవాలకు టీకాలు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దర్మోరా, మాందాపూర్ గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యులు కిరణ్ ధేశ్ పాండే, ఉమమా సహేర్ అధ్వర్యంలో గురువారం వేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 493 పశువులకు టీకాలు వేశామని తెలిపారు. విఎల్‌ఓ వినీత, జేవిఓ గంగ జమున, విఎ అహ్మద్ పాషా, గోపాల మిత్ర సుదీర్, వ్యాక్సినటార్ జైల్ సింగ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న అధికారి

పోలీసుల తనిఖీల్లో నగదు సీజ్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని 44వ జాతీయ రహదారి స్థానిక టోల్‌ప్లాజా వద్ద ఎన్నికల కోడ్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ తనిఖీలలో రూ.95 వేలు రూపాయలు సీజ్ చేసినట్టు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తరలించవద్దని సూచించారు.



తనిఖీ చేస్తున్న పోలీసులు

చైర్మన్‌ను నిలదీసిన డైరెక్టర్లు

- పెర్కిట్ సొసైటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ సొసైటీ చైర్మన్ పెంట భోజ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సొసైటీ లో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు పలు సమస్యలపై సొసైటీ చైర్మన్ , సీఈవో గౌస్ మొహీనోద్దీన్‌ను నిలదీశారు. డైరెక్టర్లకు సరియైన సమాధానాలు చెప్పలేక సమావేశం నుండి బయటకు వెళ్లి నట్లు సొసైటీ డైరెక్టర్లు తెలిపారు. సొసైటీ పరిధిలో రైతులకు నాసి రకం ఎరువులు ఇవ్వడంపై ప్రశ్నించగా సొసైటీ చైర్మన్ సమాధానం చెప్పలేదని డైరెక్టర్లు తెలిపారు. పెర్కిట్ సొసైటీలో జరిగిన అవినీతి గురించి డిసిఓకు ఫిర్యాదు చేస్తామన్లి నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పెరికిట్ సొసైటీ వైస్ చైర్మన్ గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మానేటి లింబాద్రి, చేపూర్ రాజేందర్, మామిడి ఏలియా రెడ్డి, రిక్కల రాజు రెడ్డి, మూడ అశోక్, కటికే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికా వైద్యులు కార్లటన్ బ్రూస్ స్మిత్ ఆధ్వర్యంలో జిజిహెచ్‌లో వంకర పాదాల వ్యాధిపై శిక్షణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



సన్మానించిన పలువురు

జిజిహెచ్ నిజామాబాద్‌లో ఎముకల విభాగం నందు అమెరికా నుండి గురువారం విచ్చేసిన అనుభవజ్ఞులైన డాక్టర్ కార్లటన్ బ్రూస్ స్మిత్ నేతృత్వంలో పిల్లలలో పుట్టుకతో లోపం గా ఉండే క్లబ్ ఫుట్ (వంకర పాదాలు)వ్యాధి సమస్యలు, చికిత్స విధానాలను వివరించారు. ఎముకల విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్స్, పిజీలు, నోస సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 50 మంది వైద్యులు పాల్గొన్నారు. ఎముకల విభాగపు విభాగాధిపతి డాక్టర్. ఎం నాగేశ్వరరావు, ప్రొఫెసర్ డాక్టర్ పిఎల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, డా. కిరణ్ కుమార్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఇందిర-ప్రిన్సిపాల్ వైద్య కళాశాల, డాక్టర్ ప్రతిమరాజ్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ నరేంద్ర కుమార్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించినట్టు మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైండ్ల రాధాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్, సభ్యులుగా 15 మంది విద్యార్థుల తల్లులు, మహిళా సంఘంలోని సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి పట్టణానికి చెందిన మహిళ అదృశ్యమైంది. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని కటిక గల్లిలో నివాసముండే అంకరాజు నవీన (22) అనే యువతి కామారెడ్డిలో గల లేడీస్ ఎంపోరియంలో పనిచేస్తుంది. ఆమెకు గతంలోనే వివాహమైంది. భర్తతో గొడవ జరగడంతో తన తల్లి శోభ వద్దనే ఉంటుంది. కాగా 20-3-2024న భార్యభర్తల విషయమై తల్లి శోభకు, నవీన మధ్యలో గొడవ జరిగింది. దీంతో అదే రోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో నవీన ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం చుట్టుపక్కల, తెలిసిన వారి దగ్గర వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తల్లి అంకరాజు శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



పూజలు చేస్తున్న పలువురు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని పడగల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు ఎదుర్కోలు నిర్వహించి, గంగా జలాలను రాగి బిందెలలో మహిళలు ఊరేగింపుగా తీసుకొచ్చి అభిషేకం నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు వేద పండితులు రఘురామాచార్యులు, సంఘం సభ్యులు మాడవేడి శివ, మాడవేడి సుమన్, మాడవేడి బాలచందర్, మాడవేడి నడిపి బాల కుమార్, దుబ్బాక చిన్న మల్లయ్య, దుబ్బాక అజయ్, పాల్గొన్నారు.

గర్భిణులకు సమతుల ఆహారం అత్యవసరం

- సిడిపిఓ స్వర్ణలత

నవతెలంగాణ-డిచ్‌పల్లి



డిచ్‌పల్లి: మాట్లాడుతున్న సిడిపిఓ స్వర్ణలత

గర్భిణులకు సమతుల ఆహారం అవసరమని, తద్వారా శక్తి, రక్షణ ఉంటుందని, ఇదే కాకుండా పుట్టబోయే బిడ్డకు మంచి పోషకాలు అందుతాయని సిడిపిఓ స్వర్ణలత అన్నారు. గురువారం ఇందల్ వాయి మండలంలోని లోలం గ్రామంలోని రైతు వేదికలో పోషణ అభియాన్ పోషణ మాసంలో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పిల్లలకు అన్నప్రాసన, సాముహిక అక్షరాభ్యాసం చేసిన అనంతరం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిడిపిఓ స్వర్ణలత, మండల ఆరోగ్య విస్తరణధికారి శంకర్ మాట్లాడుతూ గర్భిణులు పోషకాలు అందేలా ఏఏ ఆహారం తీసుకోవాలో వివరించారు. గర్భిణులుగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గర్భిణుల అత్తలకు, భర్తలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా గర్భిణులకు కావలసిన పౌష్టికాహారం అందుతుందన్నారు. ప్రీస్కూల్ నిర్వహణ, బాలింతలు ఆరోగ్యలక్ష్మి భోజనానికి తప్పకుండా హాజరు కావాలని సూచించారు. గర్భిణులు విటమిన్ లోపం వల్ల వచ్చే అనర్థాలను అర్థం చేసుకుని తక్కువ ఖర్చుతో ఆకుకూరలు తీసుకుంటూ ఉండాలని ఇదే కాకుండా నారింజ పండ్లను, పోషక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు జెండా ఆవిష్కరణతో ప్రారంభించి, పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తల్లులకు పౌష్టికారంపై అవగాహన కల్పించారు. అనంతరం సాముహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, నిర్వహించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ రాంబాబు, రంజిత్, ఐకెపి ఎపిఎం సువర్ణ,సూపర్ శోభ, సరిత, భాగ్యలక్ష్మి మండలంలోని ఇందల్ వాయి, సిర్నపల్లి, రాంపూర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు వనజ, ఆసిఫా శారద, శోభ, అరుంధతి, స్వరూప,నర్సు బాయి, జమున, ప్రమీల, సిద్ధం లక్ష్మి, ఎఎన్ఎంలు ఆశలు, గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్: అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని, చిన్నారులను క్రమం తప్పకుండా కేంద్రాలకు పంపించాలని పిప్రి సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ వెంకట రమణమ్మ అన్నారు. గురువారం మండలంలోని పిప్రి గ్రామ అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షోత్సవం నిర్వహించారు. చిన్నపిల్లల తల్లులందరికీ పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు చిరుధాన్యాలు తీసుకోవాలని వీటి వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో లభించే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలు శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ సెక్రెటరీ మురళి కాంత్ పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలంలోని తొర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు సూపర్ వైజర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. అనంతరం పోషకాహారంపై గర్భిణులకు పలు సలహాలు, సూచనలు అందించి,పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, శైలజ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

టైలరింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- సెర్ప్ ఏపిఎం కుంట గంగారెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బడి పిల్లల యూనిఫామ్ కుట్టే సౌకర్యాన్ని గ్రామాల్లోని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ ఏపిఎం కుంట గంగారెడ్డి కోరారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలోని 2933 మంది విద్యార్థుల ఏకరూప దుస్తులు (యూనిఫామ్) లను కుట్టే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక డ్వాక్రా మహిళలకే అప్పగించాలని నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగానే మండలంలోని ఔత్సాహిక మహిళలతో నేటి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. .ఒక్కొక్క యూనిఫామ్ కు రూ.50 చార్జి చెల్లించడం జరుగుతుందని అన్నారు. కేటగిరీ వారీగా కొలతలు ఇవ్వడం జరుగుతుందని ఆ మేరకు మహిళలు దుస్తులను కుట్టి ఇవ్వాలని అన్నారు. సమావేశంలో 41మంది సభ్యులు ఏకరూప దుస్తులు కుట్టడానికి ముందుకు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు ఏపీఎం తెలిపారు. కార్యక్రమంలో సిసిలు రవికుమార్, భాగ్యలక్ష్మి, పీరియా, అలేఖ్య, సిబ్బంది ధనలక్ష్మి, అనసూయ, విఓఏలు, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపిఎం కుంట గంగారెడ్డి

చెట్లు లేకుంటే జీవ వైవిధ్యానికి ముప్పు

- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు
- సారంగాపూర్ అర్బన్ పార్కులో
- ప్రపంచ అటవీ దినోత్సవం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



మొక్కలు నాటుతున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్

నిజామాబాద్‌రూరల్‌లోని సారంగపూర్ అర్బన్ పార్కులోని ప్రపంచ పర్యాటక అటవి దినోత్సవ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయనన మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని 2012 నవంబర్ 28న తీర్మానించారన్నారు. చెట్లు ఉంటే క్షేమమని లేకుంటే క్షామమని, పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, ఇది జీవవైవిద్యానికి ముప్పు అని అన్నారు. అవసరాల కోసం చెట్లను నరకడం వల్ల అటవీ విస్తీర్ణం తగ్గిపోతుందని అలాగే పేపర్ కప్స్ తయారు చేయడంలో కూడా అనేక చెట్లను నరకడం వల్ల అటవీ విస్తీర్ణం తగ్గిపోతుందని దీని వలన వర్షాభావం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ జుహూర్ జహూర్ ప్రతాప్ భాస్కర్ కృష్ణ బీట్ ఆఫీసర్స్ సంయుక్త విజయభారతి మంజులత అక్కడే ఉన్న తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ బీఈడీ కాలేజ్ అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది కూడా పాల్గొన్నారు

ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రబి సీజన్‌లో వరి కోతలు ప్రారంభమయ్యాయని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడంలో మినమేషాలు లెక్కపెడుతుందని, ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. గురువారం డిచ్ పల్లి మండలం లోని మెంట్రాజ్ పల్లి గ్రామం లో ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి రైతులు పంటలు పండిస్తున్నారని, పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి విపత్తులతో పంటలు ధ్వంసమై రైతులు ఆందోళనకు గురైతున్నారని వాపోయారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చెయ్యక పోవడంతో వ్యాపారస్థులు రైతుల వద్ద ధాన్యం ఇష్టరీతిలో కొంటూ నిండా ముంచుతున్నారని పేర్కొన్నారు. మొదట క్వింటాల్ కు 2400 రూపాయలు ధరతో కొన్న వ్యాపారులు ఇప్పుడు 1900 రూపాయలు దాటడంలేదిన తాలు, తరుగు పేరుతో రైతును నిలువున ముంచుతున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే వ్యాపారస్తుల దోపిడీని కనీసం అడ్డుకట్ట వేసే పరిస్థితి ఉండేదని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే తగినన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని, దీంతోపాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ ధరను చెల్లిస్తామన్నా హామీ మేరకు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల అకాల వర్షాలు, వడగాండ్ల వానలతో పంటలు నష్ట పోయిన రైతులకు 10 వేల రూపాయలు ఇస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారని, ఇది ఏమాత్రం సరిపోదని అన్నారు. పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు 25వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన 2 లక్షలలోపు రుణాలను మాఫీ చేయాలనీ డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. దేవస్వామి, సాయిలు, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు

పోషణ అభియాన్ నిర్వహణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఐసిడిఎస్ నిజామాబాద్ అర్బన్‌లో పోషణ అభియాన్ కార్యక్రమం గురువారం సిడిపిఓ కంఠేశ్వర్ మహిళా సమాఖ్య భవనంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడబ్ల్యూఓ రసూల్ బీ, హెల్త్ ఎడ్యుకేటర్ స్వామి సులోచన హాజరైయ్యారు. సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ చిరుధాన్యాల వంటకాలు, గర్భిణి, బాలింతలు, 6 సంవత్సరాల లోపు పిల్లల పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యూఓ రసూల్ బి మాట్లాడుతూ పోషణ పక్షంలో ఆవశ్యకతను ఆహారంలో లభించే ఆహార పదార్థాల ఉపయోగాలు కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్, అవి శరీరానికి ఏ విధంగా ఉపయోగపడతాయి అనే అంశాలను వారికి వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ స్వామి సులోచన మాట్లాడుతూ పోషకాహారం ఆవశ్యకతను, గర్భిణి లకు, బాలింతలకు, పిల్లలు, కిశోర బాలికలు తీసుకోవలసిన ఆహారం గురించి అంగన్వాడీలో అందించే సేవలు ఆరోగ్యలక్ష్మి, భోజనం, పాలు, గుడ్లు, పాలిచ్చే మహిళలకు, తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరు పిహెచ్‌సీకి వెళ్లి స్క్రీనింగ్ చేయించుకోవాలని వివరించారు.



మాట్లాడుతున్న పలువురు

కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్ వైజర్లు, అంగన్ వాడి టీచర్లు, తల్లులు, గర్భిణులు, బాలింతలు, 6 సంవత్సరాల లోపు పిల్లలు, తల్లులు, వెల్ బేబీ షో ఎంపికయిన పిల్లలు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ అవిర్భావ కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) 53వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కనకయ్య ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ అధ్యక్షులు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ 53వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకుల అధ్యక్షులు డాక్టర్ దత్త హరి, యూనివర్సిటీ పరిశోధక సంఘం అధ్యక్షులు పుప్పాల రవి, నాయకులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులు ప్రేరణలో విజేతలు



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దాస్ నగర్ సమీపంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు బుధవారం డిగ్రీ కామర్స్ విద్యార్థుల ప్రతిభా పాటవాలు, సృజనాత్మకత వెలికి తీయడానికి తెలంగాణ కామర్స్ అసోసియేషన్ సౌజన్యంతో తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించిన "ప్రేరణ" కార్యక్రమంలో విజేతలుగా నిలిచారు. ఎస్ సవిత, జి మమత బీకాం సిఎ తృతీయ సంవత్సరం విద్యార్థినిలు కామర్స్ క్విస్టలో విజేతలుగా నిలిచి మొదటి బహుమతి గెలిచారు. జస్ట్ ఏ మినిట్ మొదటి బహుమతి విజేత ఎస్.సవిత బీకాం సిఏ తృతీయ, సిహెచ్ శ్రీజ బీకాం సిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వ్యాసరచన పోటీలో ద్వితీయ స్థానం సాధించి యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఎం యాదగిరి చేతుల మీదుగా బహుమతి అందుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే లావణ్య విద్యార్థులను అభినందిస్తూ వారిని ప్రోత్సహించి పోటీ తత్వాన్ని పెంపొందించినందుకు డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం సరిత, ఎస్ రీతు ఇతర అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు

చదువుతోపాటు సామాజిక బాధ్యతా ముఖ్యం



ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా చాలా ముఖ్యమని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి. ధన వేణి అన్నారు. గురువారం పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక వేసవి కాల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి. ధనవేని మాట్లాడారు. జాతీయ సేవా పథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజులపాటు బ్రాహ్మణపల్లి గ్రామంలో వివిధ కార్యక్రమాలు చేపడుతూ సేవలందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. చైతన్య క్రాంతి ఎన్ఎస్ఎస్ నెంబర్ ఈ. భవిత, పంచాయతీ కార్యదర్శి హరీష్, మాజీ సర్పంచ్ లతా దేవరాజ్, గ్రామ పెద్దలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ పరీక్షకు 74 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో గురువారం 3వ రోజు ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించినట్టు జిల్లా విద్యాధికారి ఎన్వి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మొత్తం 141 పరీక్ష కేంద్రాల్లో 21,933 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 21859 మంది హాజరుకాగా 74 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. డీఈవో 09 పరీక్ష కేంద్రాలను, డిస్టిక్ లెవెల్ అబ్జర్వర్ 05 పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ 44 పరీక్ష కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్స్ 141 మంది విధులు నిర్వహించారని అన్నారు.

22 మంది గైర్హాజర్

కామారెడ్డి జిల్లాలో పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 11,962 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 11,940 మంది విద్యార్థులు హాజరయ్యారు. 22 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు డీఈవో రాజు తెలిపారు.

నూతన గవర్నర్‌ను కలిసిన బ్లూబెల్స్ కరస్పాండెంట్



నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని బ్లూబెల్స్ పాఠశాల కరస్పాండెంట్ సంజీవరెడ్డి నూతన గవర్నర్ పి.సి.రాధాకృష్ణన్‌ను హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పదవిని చేపట్టిన పి.సి.రాధాకృష్ణన్ మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర జూనియర్, యూత్ రెడ్ క్రాస్‌లపై చర్చించిన అనంతరం పుష్పగుచ్ఛాన్ని అందజేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా పాల్గొన్నారు.

పట్టు కోసం హస్తం నేతల నజర్

- హస్తగతమైన ఆర్మూర్ మున్సిపాలిటీ

నవతెలంగాణ-ఆర్మూర్

రాబోయే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ నేతలు పట్టు సాధించే దిశగా దూకుడు పెంచారు. తాజాగా మున్సిపల్ చైర్ పర్సన్ పదవి హస్తగతమైంది. మూడు పార్టీలకు సమాన అవకాశాలు.... ఇతర జిల్లాల్లో గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువమంది గెలిచారు. జిల్లా ప్రజలు మాత్రం మూడు పార్టీలకు సమాన అవకాశాలు కల్పించారు. జిల్లాలోని బోధన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పార్టీ అభ్యర్థులు గెలిచారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్‌లో బిజెపి గెలవగా, బాన్సువాడ ,బాల్కొండ లలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఎక్కువ సీట్లు వచ్చినా జిల్లాలో తక్కువ రావడంతో ఆ పార్టీ నేతలు నజర్ పెట్టినారు. మరింత కలిసికట్టుగా పనిచేసే విధంగా చూసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

గత శాసనసభ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీచిన, జిల్లాలో మాత్రం తక్కువ సీట్లు రావడంతో



పూర్తిస్థాయి పట్టు కోసం ప్రయత్నాలను మొదలుపెట్టి పరిస్థితులు అనుకూలంగా మారడంతో వచ్చే అన్ని ఎన్నికలలో పార్టీ మెజారిటీ సీట్లను కైవసం చేసుకునే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు ..ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లడంతో పాటు వచ్చే ఎన్నికలలో కీలకంగా మారేందుకు సిద్ధమవుతున్నారు..

ముందస్తు ప్రణాళికలు... ఖాళీ అవుతున్న కారు.

గత శాసనసభ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంట నుంచి అభ్యర్థులు నియోజకవర్గాలలో ఉండి పలు కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని మండలాల్లో పార్టీ క్యాడర్‌ను కలుస్తూ అండగా ఉంటామని భరోసా ఇస్తూ నేతలంతా కలిసికట్టుగా కార్యక్రమాలను చేపట్టేందుకు ముందస్తు ప్రణాళికలు సైతం ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం ఉండడం వల్ల తమకు కలిసి వచ్చే అవకాశం ఉండడంతో కౌన్సిలర్లు హస్తం గూటికి చేరారు. వీరితో పాటు సర్పంచులు సైతం కారును వీడి కాంగ్రెస్ లో చేరినారు. మరికొందరు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు ఇప్పటినుంచి ప్రయత్నాలను మొదలు పెట్టారు. పదేళ్ల పదవి లేకపోవడం వల్ల వివిధ గ్రామాలు, మండలాల నేతలు పూర్తిస్థాయిలో ఎన్నికలపై దృష్టి పెట్టారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు.

పంట నష్టం వివరాలు సేకరణ



నవతెలంగాణ-భిక్కనూర్

అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంట వివరాలను మండల వ్యవసాయ అధికారి రాధా, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గ్రామాలలో పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట నష్టం జరిగిన ఆరు గ్రామాలలో పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలిస్తూ రైతుల వివరాలు సేకరించి జిల్లా అధికారులకు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులున్నారు.

స్త్రీనిధి రుణాలను పూర్తి చేయాలి

- డిపిఎం సంధ్యారాణి



మాట్లాడుతున్న డీపీఎం సంధ్యారాణి

నవతెలంగాణ-రెంజల్

గత సంవత్సరం మహిళలకు అందజేసిన శ్రీనిధి రుణాలను, బ్యాంకు రుణాలను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని డిపిఎం సంధ్యారాణి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమైక్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదర్శ పాఠశాల కమిటీలను ఆయా గ్రామాల పాఠశాలలో అధ్యక్షులను ఎంపిక చేయాలని ఆమె సూచించారు. ఐకెపి సిబ్బంది తమ విధులు నిర్వర్తిస్తూనే, కమిటీలను త్వరితగతన ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో 29 పాఠశాలల్లో ఈ కమిటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా కొనసాగగా, అధ్యక్షులు, వైస్ చైర్మన్‌గా కమిటీలు ఉంటారని అన్నారు. అలాగే పాఠశాలలో ఎస్సి, ఎస్‌టి, పిల్లల తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం రాందాస్, సిడిఓ ఆడిటర్ మాధవరావు, ఏపీఎం చిన్నయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీలు శివకుమార్, శ్యామల, రాజయ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల ఫీజు అపరాధ రుసుం గడువు పొడిగింపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల పరిధిలోని బిఎ, బీకాం, బీఎస్సీ, బిబిఎ కోర్సులకు రెండవ, నాలుగవ ఆరవ, సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షలకు ఫీజు తేదీ అపరాధ రుసుముతో పొడిగించినట్లు తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 15 ఎప్రిల్ వరకు ఉండగా 100 రూపాయల అపరాధ రుసుంతో 16 వరకు, 500 రూపాయల అపరాద రుసుంతో ఏప్రిల్ 18 వరకు, వెయ్యి రూపాయల రుసుంతో 19 వరకు, 2000 రూపాయలతో 20వరకు చెల్లించడానికి అవకాశం కల్పించినట్లు పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్. ఎం.అరుణ తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లను సంప్రదించాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలంగాణ యూనివర్సిటీ వెబ్సైట్లో పొందుపరిచినట్టు కంట్రోలర్ వివరించారు.

డిగ్రీ పరీక్షల రివాల్యుయేషన్ తేదీ ప్రకటన..

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ సిబిసిఎస్ ఒకటవ, మూడవ, ఐదవ, సెమిస్టర్ రెగ్యులర్, రెండవ, నాలుగవ, ఆరవ, సెమిస్టర్(బ్యాక్ లాగ్స్) పరీక్షలు రాసిన విద్యార్థులకు రివాల్యుయేషన్‌కు మార్చ్ 28 నుండి ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, రీవాల్యుయేషన్ ఒక పేపర్‌కు రూ.500, రీకౌంటింగ్‌కు ఒక పేపర్‌కు రూ.300, రివాల్యుయేషన్, రికార్డింగ్‌కోసం ఫామ్‌కు రూ.25 ఉంటుందని పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం. అరుణ గురువారం తెలిపారు. పూర్తి వివరాల కోసం మా వెబ్సైట్లో పొందుపరిచామని వివరించారు.

పరీక్షల ఫీజు అపరాధ రుసుం గడువు పొడిగింపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల పరిధిలోని బీఎడ్ మొదటి సంవత్సరపు ఒకటవ సెమిస్టర్ రెగ్యులర్ కోర్సుకు పరీక్షలకు ఫీజు తేదీ అపరాధ రుసుంతో పొడిగించినట్లు తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజు చెల్లించుటకు చివరితేదీ మార్చి 23 వరకు ఉండగా 100 రూపాయల అపరాధ రుసుంతో 26 వరకు చెల్లించుటకు అవకాశం ఉందని పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్ ఎం.అరుణ తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లను సంప్రదించాలన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలంగాణ విశ్వవిద్యాలయం వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ వివరించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-ఏర్గట్ల

కాకతీయ కాలువలో కొట్టుకువచ్చిన గుర్తుతెలియని మృతదేహం గురువారం మండలంలోని తొర్తి కాలువలోని తూము వద్ద లభ్యమయ్యింది. ఎస్సై మచ్చేందర్ రెడ్డి వివరాల ప్రకారం... దాదాపు 45 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని మృతదేహం కాకతీయ కాలువలో కొట్టుకువచ్చి తొర్తి గ్రామంలోని గల తూము వద్ద ఆగింది. శవాన్ని ఈతగాళ్ళు బయటకి తీశారు. ఎవరైనా శవాన్ని గుర్తుపడితే ఏర్గట్ల ఎస్సై నెంబర్ 8712659869కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నవీపేట్

సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నవీపేట్ నందు 6 వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాగలత గురువారం ప్రకటనలో తెలిపారు. 6 వ తరగతిలో ఎస్టీ 1,7 వ తరగతిలో ఎస్సీ 1, మైనార్టీ 2, 8 వ తరగతిలో ఎస్సీ 1, బీసీ 1, మైనార్టీ 2, తొమ్మిదవ తరగతిలో ఎస్టీ 1, మైనార్టీ 1 సీట్లకు ఆన్లైన్ ద్వారా మార్చి 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

మద్దుల్ లక్ష్మి నర్సింహా స్వామిని దర్శించుకున్న మంత్రి జూపల్లి



లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుంటున్న మంత్రి

నవతెలంగాణ-ధర్పల్లి

అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు క్షేత్ర స్థాయిలో పరిశీలంచేందుకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డితో కలిసి సిరికొండ మండలంలో పంటలను పరిశీలించి రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అంతకుముందు ఇందల్వాయి నుండి సిరికొండ వెళ్లే మార్గమధ్యలో ధర్పల్లి మండలకేంద్రానికి సమీపంలోని మద్దుల్ అటవీ ప్రాంతంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్యేతో కలిసి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్,చెలిమెల శ్రీనివాస్,చెలిమెల నర్సయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, పుప్పాల సుభాష్, టేలర్ బాస్ తదితరులు ఉన్నారు.

కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా

- సిపిఐలో చేరిన పి.నర్సింగరావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో పి.నర్సింగరావు సిపిఐ లో చేరారు. గురువారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నర్సింగరావు కు సిపిఐ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బోస్, రాష్ట్ర నాయకులు బాలరాజ్, యేసు రత్నం, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, బి.రాఘురాం సమక్షంలో సిపిఐలో చేరారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగిగా ఉంటూ మున్సిపల్ కార్మికుల సమస్యలపైన, ఇతర కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహించి తనదైన గుర్తింపు పొందిన నాయకుడు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.నర్సింగరావు ఇటీవల కాలంలో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నందున సిపిఐలో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా పి..నర్సింగరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపైన, జిల్లాలో కార్మికుల సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించామన్నారు. కార్మిక సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని తెలిపారు.

సాలుర చెక్ పోస్ట్ తనిఖీ కేంద్రం పరిశీలన



చెక్‌పోస్టు సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీవో

నవతెలంగాణ-బోధన్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో డబ్బులు, అక్రమ మద్యం తెలంగాణ ప్రాంతంలో చేరకుండా ప్రభుత్వం చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేశారు. గురువారం బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ సాలూర చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన తనిఖీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో వస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నగదు, మద్యం లాంటివి పట్టుబడితే సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని అక్కడి సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సాలూర మండల తహసిల్దార్ రమేష్, ఆర్ఐ గంగాధర్, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

అన్వేష్‌రెడ్డికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, తొర్లికొండ గ్రామ సెక్రెటరీ వినోద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెల్లన్న, నర్సారెడ్డి, నల్ల గంగారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ కాట్పల్లి సాయి రెడ్డి తొర్లికొండ యూత్ కాంగ్రెస్ నాయకులు సంకేపల్లి వంశీ,

సామాజిక చైతన్యదీపిక కవిత్వం

- ప్రపంచ కవిత్వ దినోత్సవంలో పాల్గొన్న కవులు, రచయితలు

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

యుగయుగాలుగా, తరతరాలుగా సమాజం స్తబ్దతకు లోనైన ప్రతిసందర్భంలో కవులు తమ కవితాగొంతును బలంగా వినిపించి సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారని ప్రముఖకవి డా.కాసర్ల నరేశ్ రావు అన్నారు. గురువారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవిత్వ నిర్మాణ మెలుకువలు అనే అంశం పై వక్తగా పాల్గొన్న డా.కాసర్ల మాట్లాడుతూ.. లలితకళల్లో ప్రధానమైనది కవిత్వమని, దీనిని ఒక తపస్సులా కవులందరూ భావించి, సాధన చేయాలన్నారు. కావ్యహేతువులైన ప్రతిభ, వ్యుత్పత్తి , అభ్యాసాలతో తమ కవితలను రాటుదేల్చుకోవాలన్నారు. కవిత్వమంటే క్లుప్తత, గుప్తత, ఆప్తతల కలయికగా ఉండాలన్నారు. కవిత్వం వాచ్య లక్షణ వ్యంగ్యశబ్దాలను అందుకోవాలన్నారు. కవితా దినుసులైన అలంకారాలు, ధ్వని, రసం, ఔచిత్యం,



కంఠేశ్వర్ : మాట్లాడుతున్న కవి

గుణాలను, తమ కవితలలో రంగరించి మంచి కవిత్వం వినిపించాలని కవులకు పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో సాయిబాబు "యవ్వన నడక", అనేకవితను, వసంతాలక్ష్మణ్ 'తనపిలుపు', సిర్పలింగం "ప్రపంచబాధ" అనేకవితను, డా.కాసర్ల 'కవితారుబాయిల'ను, డా.శారద 'తపస్వి' కవితను, దారగంగాధర్ 'కవితాదినోత్సవం', స్వర్ణసమత 'కవిత్వోదయం', ధనుంజయ 'కవి బాధ్యత', చెన్నశంకర్ ఆటవెలది పద్యాలను, హనుమాండ్లు ఆరోగ్యమే కవిత్వం అనే కవితను వినిపించారు.

తెరవే ఆధ్వర్యంలో కవి సమ్మేళనం..

కామారెడ్డి : ప్రపంచ కవిత్వ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెరవే ప్రతినిధులు మాట్లాడుతూ.. కవులు, రచయితలు దూర దృష్టితో రచనలు చేసి సమాజానికి ఆదర్శవంతమైన కవిత్వాన్ని అందించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలను ఖండించాలని, సమ సమాజ బాగు కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కవులు తమ కవితా గానాలను వినిపించారు. కార్యక్రమంలో డాక్టర్ జి లచ్చయ్య కవులకు దిశా నిర్దేశం చేశారు. తెరవే ప్రతినిధులు అల్లి మోహన్ రాజ్, మందపీతాంబర్, ఎనిశెట్టి గంగా ప్రసాద్, రామచంద్రం, వకుళాభరణం సుధాకర్, కాశ నర్సయ్య, నాగభూషణం, చంద్రకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి: కవితాగానాలు వినిపిస్తున్న కవులు

'పిడి గుద్దులాట'కు జోరుగా ప్రాక్టీస్

- వారం రోజుల నుంచే గుద్దులాటకు ప్రాక్టీస్ చేస్తున్న యువకులు
- రాత్రి అయితే గ్రామంలో ఇదే సందడి
- హెూలీ తర్వాత పిడిగుద్దులాటకు సర్వం సిద్ధం
- హూన్సాలో ఈ నెల 25న పిడిగుద్దులాట

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం హూన్స గ్రామంలో హెూలీ పండుగ సందర్భంగా నిర్వహించే పిడిగుద్దులాటకు గ్రామంలోని యువకులు, పెద్దలు గత నాలుగు రోజులుగా జోరుగా "పిడిగుద్దులాటను" ప్రాక్టీసు నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగే కామదహనం అనంతరం సోమవారం సాయంత్రం 5 గంటలకు ఈ పిడిగుద్దులాట కొనసాగనుంది. దాంతో ఇప్పటి నుంచే ప్రాక్టీసు చేయడంలో గ్రామ యువకులు నిమగ్నమయ్యారు.

పిడి 'గుద్దులాట'నే ఆనవాయితీ..

హెూలీ సందర్భంగా రంగులు చల్లుకొని, పూసుకోవడం సాంప్రదాయం కానీ.. ఈ గ్రామంలో మాత్రం రంగులు పూసుకోవడమే కాదు. ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయంగా పిడి'గుద్దులాట'ను తరతరాల నుంచి గ్రామస్థుల కొనసాగిస్తున్నారు. గతంలో హెూలీ పండగ సందర్భంగా గ్రామంలో గతంలో మహారాష్ట్ర నాట్య కళాకారులచే కచేరీలు, నాటకాలు ప్రదర్శించడంతో జనం రద్దీ కనిపించేది. తమ బంధువులను ఆహ్వానించి రెండు రోజుల పాటు పండగ ఘనంగా నిర్వహించుకుంటారు. కానీ రానురానూ మహారాష్ట్ర కళాకారుల నాటక ప్రదర్శనలు నిలిచిపోయాయి. దాంతో సందడి తగ్గినట్టయింది. పండగ సందర్భంగా గ్రామంలో జాతర రెండు రోజుల పాటు ఉంటుంది. గ్రామం నడిబొడ్డున నిర్వహించే ఈ పిడిగుద్దులాట గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాంతో మహారాష్ట్ర, కర్ణాటక, ప్రాంతాల నుంచి జనం ఈ ఆటను తిలకించేందుకు తరలివచ్చేవారు. ప్రస్తుతం సమీప గ్రామాల ప్రజలు ఎప్పటిలాగే ఈ ఆటకోసం వస్తున్నారని పలువురు పేర్కొన్నారు.



ప్రాక్టీస్ చేస్తున్న యువకులు

ఆనవాయితీ కొనసాగేనా..?

తరతరాల నుంచి సాంప్రదాయం పేరుతో ఒకరికొకరు కొట్టుకుంటూ ఆడే ఈ పిడిగుద్దులాట.. నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో గ్రామంలో గతంలో ఈ ఆటలో పాల్గొనే వారే పిడిగు ద్దులాటలో తలపడుతున్నారు. కానీ హింసను ప్రేరేపించేలా ఈ ఆట నిషేధించాలని గతంలో ఎందరో పోలీసు అధికారులు ఆంక్షలు విధించారు. కానీ గ్రామస్తులు ఈ ఆట తమ సాంప్రదాయమని ఆడి తీరుతామని పోలీసు అధికారులకు వివరించడంతో పోలీసులు సమయం కుదించి ఆట నిర్వహించడానికి అనుమతులిచ్చారు. విద్యావంతులు, ఉన్నత విద్యను అభ్యసించే యువకులు ఈ ఆటకు దూరం ఉంటున్న ప్రధానంగా వ్యవసాయ కూలీలు, వద్దులు, నడివయస్కులు ఈ ఆట ఆడడా నికి ఆసక్తి చూపడం గమనార్హం. దాంతో ఈ ఆట పాత తరం వారితోనే కొనసాగుతుందని, యువకుల ఆసక్తిని బట్టి భవిష్యత్తులో ఈ ఆట మనుగడ ఆధారపడి ఉందని మరికొందరు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతులు సాధించిన ఈ పిడిగుద్దులాటను వదలమని, ప్రతి సంవత్సరంలాగే ఈ పిడిగుద్దులాటలో తాము పాల్గొంటామని కొంతమంది యువకులు పేర్కొన్నారు. పోలీసు బందోబస్తు ఉన్న దర్జాగా కొట్టుకోవడం అనేది హూన్స గ్రామస్తులకే సాధ్యం.